



ఫ్యాప్టో ఆధ్వర్యంలో డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పెద్దాస్పత్రిలో నీటి కష్టం..!

- జిజిహెచ్‌లోని పలు వార్డుల్లో రోగుల అవస్థలు - కంపు కొడుతున్న మరుగుదొడ్లు



ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/హాస్పిటల్

రాయలసీమకు తలమానికంగా ఉన్న కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నీటి కష్టాలు వేధిస్తున్నాయి. పలు వార్డుల్లో నీరు రాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు లేకపోవడంతో మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి...

కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాలకు రాయలసీమ జిల్లాల నుంచే కాదు... తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తుంటారు. వివిధ రకాల జబ్బులతో బాధపడే రోగులు, రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులను మెరుగైన వైద్యం కోసం ఇక్కడికే తీసుకొస్తారు. 36 వైద్య విభాగాలకు సేవలు అందిస్తున్నారు. రోజుకు సగటున 2,500 మందికి పైగా వివిధ వైద్య సేవల కోసం ఇక్కడికి వస్తున్నారు. ప్రతి రోజూ సుమారు 250 మంది ఇన్ పేషెంట్లతో ఓపీ నడుస్తోంది. అలాంటి పేరు గాంచిన పెద్దాసుపత్రిలో నీటి కష్టాలు రోగులను వేధిస్తున్నాయి. మూడు రోజులుగా నీటి కోసం అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా సర్జికల్, పీడీయాట్రిక్, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ లోని యురాలజీ, నెఫ్రాలజీ, న్యూరోసర్జరీ, సీటీవీఎస్ కార్డియాలజీ విభాగాల్లో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో వార్డుల్లో చికిత్సకు అంతరాయం ఏర్పడింది. ఇక 24 గంటల ల్యాబ్, 33 ల్యాబ్‌ల్లో పరీక్షలు చేయడానికి ఇబ్బందిగా మారింది. ఆసుపత్రిలో బాలాజీ క్యాంటీన్, కరెంటు ఆఫీసుల వద్ద ఉన్న సంపుల ద్వారా వార్డులకు నీటి సరఫరా అవుతోంది. గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం ఎదుట ఉన్న బోరుకు ఊట తగ్గిపోవడంతో సర్జరీ రోగులకు ఆహారం అందించే డైట్ కు కూడా నీటి సరఫరా నిలిచిపోయింది. ముఖ్యంగా చిన్నపిల్లలు, న్యూరోసర్జరీ, యురాలజీ, నెఫ్రాలజీ, కార్డియాలజీ విభాగాల్లో ఆపరేషన్లకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. మరో వైపు ఒక్కో చోట ఒక్కో రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడంతో రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే క్షతగాత్రులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్స్రే, అల్ట్రాసౌండ్ కేంద్రాలు క్యాజువాలిటీకి దగ్గర్లో ఉన్నాయి. సీటీ స్కానింగ్ కేంద్రం సూపర్ స్పెషాలిటీ బ్లాక్ వెనుకాల ఉంది. ఎంఆర్ఐ కేంద్రం ట్రామాకేర్ విభాగంలో ఉంది. 24 ల్యాబ్, 33 సెంట్రల్ ల్యాబ్లు మరో చోట ఉన్నాయి. ఒక కేంద్రం మరో కేంద్రానికి వెళ్లాలంటే 200-400 మీటర్లు స్ట్రెచర్, వీల్చైర్లపై రోగులను బంధువులే తోసుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. డాక్టర్లు రాసిచ్చిన అన్ని రోగ నిర్ధారణ పరీక్షలు చేయించడానికి 2 నుంచి 4 గంటలు సమయం పడుతోంది. ఈ సమయంలో రోగి పరిస్థితి విషమిస్తే పరిస్థితి ఏమిటనే ప్రశ్న తలెత్తుతోంది.

ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నాం

పైపు లైన్ కట్ కావడం వల్ల ఆసుపత్రిలో పలు వార్డుల్లో నీటి సమస్య తలెత్తింది. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాం. ప్రత్యామ్నాయ పైప్ లైన్ వేసేందుకు పనులు చేపడుతున్నారు.

- నరేంద్రనాథ్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్.

'సర్దుబాటు'ను నిలిపేయాలి

- ఫ్యాప్టో ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నేతలు తిమ్మన్న, హృదయ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా చైర్మన్ గోకారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్రనేతలు హదయ రాజు, తిమ్మన్నలు మాట్లాడారు. ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ గందరగోళంగా ఉందన్నారు. బదిలీల ప్రమోషన్ల ప్రక్రియ కోర్టు పరిధిలో ఉన్నందున తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేయడానికి జారీ చేసిన ఉత్తర్వులు భిన్నంగా ఉన్నాయన్నారు. సీనియారిటీ ప్రదేశాల జాబితా పై కూడా స్పష్టత లేదన్నారు. ఇంత అస్పష్టంగా ఉన్న ఉత్తర్వులను కౌన్సిలింగును తాత్కాలికంగా వాయిదా వేసి సంక్రాంతి సెలవులు అనంతరం దీనిపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. సర్దుబాటు ప్రక్రియ కొత్త సమస్య తీసుకుని వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఎస్‌జిటిల సర్దుబాటు ప్రక్రియ గతంలో ఎప్పుడు లేదన్నారు. దీనిని తగిన విధంగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత పేరుతో ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండా చేస్తున్న పని సర్దుబాటును తక్షణం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ఉపాధ్యాయులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారి హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల నేతలు జయరాజు (యుటిఎఫ్), మరియానందం (ఏపీటీఎఫ్1938), రంగన్న (ఏపీటీఎఫ్ 257), మోయిన్ బాష (రుటా), యుటిఎఫ్ జిల్లా నేతలు రవికుమార్, హేమంత్ కుమార్, నవీన్ పాటి, మద్దిలేటి పాల్గొన్నారు.


పైపులైన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎంపీ, మేయర్, ఎమ్మెల్యే

ఫిల్టర్ యంత్రాలను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరానికి మంచి నీరు అందించాలనే లక్ష్యంతో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కెనాల్ నుండి వచ్చిన నీటిని శుద్ధి చేసే యంత్రాలను కలెక్టర్ పి.కోటేశ్వరరావు ప్రారంభించారు. శుక్రవారం కర్నూలు నగరంలోని టిడ్కో గృహాల్లో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కెనాల్ నుండి మంచి నీరు శుద్ధి చేసే యంత్రాలను కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మేయర్ బివై.రామయ్య, కర్నూలు నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కర్నూలు నగరానికి శుద్ధి చేసిన మంచి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కెనాల్ ద్వారా సేకరిస్తున్న నీటిని టిడ్కో పరిసరాల్లో నూతనంగా నిర్మించిన ప్రెషర్ ఫిల్టర్, 3 ఏంఎల్‌డి ట్యాంక్, స్టోరేజ్ ట్యాంక్‌కు, 2 కిలో మీటర్ల మేర 250 ఎంఎం డయా పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు 75 హెచ్‌పి మోటార్ ద్వారా నీటిని పంప్ చేసి ప్రెషర్ ఫిల్టర్‌లో ఫిల్టర్ చేసి 3 ఎంఎల్డి ట్యాంకు ద్వారా 250 కెఎల్ స్టోరేజ్ ట్యాంకులో నిల్వ చేసి నగర ప్రజల అవసరం మేరకు నీటిని వినియోగించుకుంటున్నామన్నారు. అదే విధంగా టిడ్కో నుండి అబ్బాస్ నగర్ వరకు 350 ఎంఎం డయా పైప్ లైన్ కూడ ఏర్పాటు చేశామని దాని వల్ల నగర ప్రజలకు నీటి కొరత లేకుండా మంచి నీరు అందజేస్తామన్నారు. అనంతరం చిన్నటేకూరు సమీపంలోని బాయ్యన్న చెరువు నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రారంభోత్సవంలో టిడ్కో ఎస్ఇ రాజశేఖర్, ఇఇ చంద్రశేఖర్, డిఇ రవికుమార్ గుప్త, ఎఇ పోరిశా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పారా లీగల్ వాలంటీర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో పారా లీగల్ వాలంటీర్ నియామకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఎ.శ్రీనివాస కుమార్ ఆదేశాలతో కార్యదర్శి సిహెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు శుక్రవారం తెలిపారు. ఈనెల 17 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. పారా లీగల్ వాలంటీర్‌గా కర్నూలు 2, 3, 4వ టౌన్ పోలీసు స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అభ్యర్థులు కనీసం ఇంటర్ పూర్తి చేసి ఉండాలని, వయస్సు 25 నుంచి 65 ఏళ్ల మధ్య ఉండాలన్నారు. న్యాయ విద్యార్థుల విషయంలో వయస్సు ప్రమాణాలు 18 -65 మధ్య కలిగి ఉండాలన్నారు. స్కీమ్‌లో పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో పోలీసు స్టేషన్‌లలో న్యాయ సహాయం అందించడానికి ప్రతి పోలీస్ స్టేషన్‌కు ముగ్గురు పారాలీగల్ వాలంటీర్లను ఏర్పాటు చేస్తామన్నారు. 1వ షిఫ్ట్ ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 2వ షిఫ్ట్ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 వరకు, 3వ షిఫ్ట్ రాత్రి 10 నుంచి ఉదయం 6 వరకు ఉంటుందని తెలిపారు. తగిన పారితోషకం ఉంటుందన్నారు. ఆసక్తి గల కర్నూలు అభ్యర్థులు (స్థానికులకు ప్రాదాన్యత ఇవ్వబడును) ఈ క్రింది చిరునామాకు బయోడేటాను సంబంధిత సర్టిఫికెట్లతో జనవరి 17న సాయంకాలం 5లోపు పోస్ట్ లేదా వ్యక్తిగతంగా నమోదు చసుకోవాలన్నారు.

నేడు ఉచిత అంబులెన్స్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో 14న ఉదయం 11 గంటలకు శనివారం కలెక్టరేట్ ఆవరణంలో ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జెఎన్.శేషయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ పి, కోటేశ్వరరావు, గౌరవ అతిథులుగా రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య, ప్రముఖ వైద్యులు గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ బి.శంకర్ శర్మ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ వాహనాన్ని కీర్తిశేషులు అవ్వా సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అవ్వా బాలసుబ్బారెడ్డి, అవ్వా పుల్లారెడ్డి, అవ్వా శేషరెడ్డిలు వాహనాన్ని ప్రదానం చేశారని తెలిపారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నిర్వహించు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత అంబులెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జీతాలివ్వలేదని స్వచ్ఛాంధ్ర క్లాప్

ఆటోల బంద్

- జీతాలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ, వీక్లీ ఆఫ్ సమస్యలు పరిష్కరించాలి
- సిఐటియు నగర కమిటీ డిమాండ్ చేసింది

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు, ఇఎస్ఐ, ఇపిఎఫ్, వీక్లీ ఆఫ్ ఇప్పించాలని కోరుతూ శుక్రవారం క్లాప్ డ్రైవర్ల యూనియన్ నాయకుడు రఘు అధ్యక్షతన పున్నమి గెస్ట్ హౌస్ వెనకాల క్లాప్ ఆటోల పార్కింగ్ స్థలంలో ఆటోలు ఆపి డ్యూటీకి వెళ్లకుండా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, మారేళ్ల రామాంజనేయులు (విజయ్), సిఐటియు నగర ఉపాధ్యక్షులు రాజగోపాల్, షరీఫ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అబ్దుల్ దేశాయ్, రామాంజనేయులు (విజయ్),షరీఫ్ లు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్లకు, రెడ్డి ఎంటర్‌ప్రైజెస్ ఏజెన్సీ వారు మూడు నెలల నుండి 5 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉంచడం వలన కార్మికులు కుటుంబ పోషణకు చాలా కష్టంగా మారిందని బాధ వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఏజెన్సీ వారికి విన్నవించినా మున్సిపల్ అధికారులకు కమిషనర్ కార్మికుల బాధలు చెప్పినా పట్టించుకోవడంలేదని అన్నారు. జగనన్న ప్రజాసంకల్ప యాత్రలో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలు మధ్యవర్తిత్వపు ఏజెన్సీలను రద్దుచేసి పర్మనెంట్ కార్మికులుగా లేదా ప్రభుత్వమే ఏజెన్సీని ఏర్పాటుచేసి కనీస వేతనం , కార్మిక చట్టాలు అమలు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి మూడేళ్లు పూర్తయినా ఏజెన్సీలు రద్దు చేయక పోగా, కొత్త ఏజెన్సీలను ఏర్పాటు చేసి, కార్మికులను నష్టం చేసే పద్ధతిని అవలంబిస్తుందని విమర్శించారు. వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి చెత్త సేకరిణ కోసం ఏర్పాటు చేసిన క్లాప్ డ్రైవర్లకు మూడు నెలల నుండి 5 నెలల వరకు జీతాలు రాకపోగా" ఏడాది నుంచి ఇఎస్ఐ, ఇపిఎఫ్ జీతంలో కట్ చేస్తున్నారు గాని, ఇప్పటివరకు కార్మికుల అకౌంట్ లో వేయలేదన్నారు. వారికి అకౌంట్ నెంబర్ కూడా ఇవ్వకపోవడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. జీతాలు ఇచ్చే వరకు ఆటోలు తీసేది లేదని క్లబ్ డ్రైవర్లు భీష్మించి కూర్చోవడంతో ఏజెన్సీ వారు, మున్సిపల్ అధికారులు, కార్మికుల దగ్గరకు వచ్చి మీరు పనిలోనికి రాకపోతే మీ పైన కఠిన చర్యలు తీసుకుంటామని భయపెడుతున్నారు తప్ప జీతాలు ఇస్తామని సమస్యల పరిష్కరిస్తామని చెప్పకపోవడం బాధాకరమన్నారు. పెండింగ్ జీతాలు ఇఎస్ఐ, ఇపిఎఫ్, వీక్లీ ఆఫ్ ఇతర సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.



నిరసన చేపడుతున్న నాయకులు, కార్మికులు


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కాటసాని

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం 36 వార్డులో కాటసాని ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 36 వ వార్డు 92 వ సచివాలయం పరిధి వాసవి నగర్‌లో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, పెద్దపాడు మాజీ సర్పంచి శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ కృష్ణమూర్తి, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతు రెడ్డి, 36వ వార్డు పార్టీ నాయకులు రాముయాదవ్, పాల వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, కెఎం.రెడ్డి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజల చెంతకు : హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్


ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజల వద్దకు వచ్చానని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఏ.హాఫీజ్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఆయన 10 వ వార్డ్ 25వ సచివాలయం పరిధిలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు ప్రజలు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి పొందిన లబ్దినీ తెలుపుతూ సంక్షేమ పథకాలు ఎన్ని రూపాలలో ప్రభుత్వం ప్రజలకు బాసటగా నిలుస్తుందో ప్రజలకి వివరించారు. ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు కూడ తెలుసుకొని పరిష్కరిస్తాము అని హామీని ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ పలు చోట్ల ఎన్నో ఏళ్లుగా కరెంటు తీగల వల్ల ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు తెలియజేశారు. ఈ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 10వ వార్డ్ కార్పొరేటర్ యూనుస్ భాయ్, స్థానిక వార్డు నాయకులు పర్వేజ్, నజీర్, సోహైల్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఈర్లదిన్నెలో డెంగీ విజృంభణ

నదిద్వారా నేరుగా కొళాయిలకు నీటి సరఫరా

ప్రజాశక్తి- సి బెళగల్


చికిత్స పొందుతున్న బాధితుడు

సి బెళగల్ మండలం ఈర్లదిన్నెలో డెంగీ వ్యాధి విస్తరించింది.గత వారం రోజులుగా ఒకరి తర్వాత ఒకరు విషజ్వరాల బారిన పడి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఇప్పటికే 12 మంది ఈ డెంగీ బారిన పడినట్లు రికార్డులు చెబుతున్నాయి. గ్రామంలో పారిశుధ్యలోపాలు పెరుగుతున్నట్లు తెలిసింది. ఆయా వీధుల్లో మురుగు నీరు నిలిచి ఉండటంతో అక్కడ దోమలు వృద్ధిచెంది ఇళ్లలోకి చేరి ముందుగా అస్వస్థతకు గురిచేసాయి. ప్రాథమిక చర్యలు చేపట్టకపోవడంతో లార్వా మరింత బలపడి అస్వస్థతపాలయ్యారు. ఇదిలా ఉండగా గ్రామానికి ఏళ్లుగా ఓవర్ హెడ్ ట్యాంకు లేదని నది ద్వారా నేరుగా కొలాయిలకు వచ్చే నీరు తాగుతున్నారు. దీంతో కలుషితంతో విషజ్వరాలు వస్తున్నాయి. పెద్దాస్పత్రిలో వైద్యులు డెంగీగా గుర్తించారు. ఒక్కసారిగా గ్రామంలో ఆందోళన మొదలైంది .వైద్యులు మాత్రం నామమాత్రపు చర్యలు చేపడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామంలో డెంగీ నివారణకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

76 సంచుల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : అక్రమంగా నిలువ ఉంచిన 76 సంచుల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి విజిలెన్స్ శాఖ సిబ్బంది సీజ్ చేశారని కర్నూలు నంద్యాల జిల్లాల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి కె.తిరుమలేశ్వర్ రెడ్డి అన్నారు. ఆయన వివరాల ప్రకారం.....కర్నూలు,నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం చెరువుపల్లిలోని కోజమ్మ చెరువు ఉక్క ఆంజనేయస్వామి ఆలయం వెనుక అక్రమంగా బియ్యం నిల్వవించినట్లు సమాచారం అందింది. శుక్రవారం ఆ స్థావరంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎఎఓ షణ్ముఖ గణేష్, ఎస్ఐ జయన్న, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తహశీల్దార్ రబ్బానిలతో కూడిన బృందం దాడులు నిర్వహించింది. టి రామచంద్ర, గొల్ల మదన్మోహన్ శ్రీకాంత్ రెడ్డి వద్ద నుంచి 76 ప్లాస్టిక్ సంచుల్లో నిలువ ఉంచిన 42.40 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ - 1955 సెక్షన్ 6(ఎ),7(ఎ) ఐపిసి సెక్షన్ 420 రెడ్ విత్ 34 కేసులు నమోదు చేశారు. నందివర్గం పోలీస్ స్టేషన్లో అతని సెల్ ఫోన్‌ను ఇచ్చారు. పట్టుబడిన బియ్యాన్ని నంద్యాల ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు.



వృత్తిదారుల నిధులు వారికే ఖర్చు చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్


వృత్తిదారుల కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు జి.రామకృష్ణ తదితరులు

చేతి వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వృత్తిదారుల అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేయాలని, సామాజిక రక్షణ, సబ్సిడీలతో కూడిన రుణాలు మంజూరు చేయాలనే అంశాలపై ఆంధ్రప్రదేశ్ చేతివృత్తిదారుల సమన్వయ కమిటి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని కార్మిక కర్షక భవనంలో ఈనెల20న నిర్వహించే జిల్లా రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం కోరుతూ కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశం చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజు అధ్యక్షతన, కార్మిక కర్షక భవనం వృత్తి సంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వృత్తి సంఘాల సీనియర్ నాయకులు జి.రామకృష్ణ, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ సి.గురుశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల పైన వృత్తిదారుల పైన మోయలేని భారాలు మోపుతూ కల్లబొల్లి మాటలతో కాలం గడుపుతున్నదన్నారు. గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గోవిందు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తిదారుల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడి, వారి సంక్షేమానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయాలన్నారు. జనవరి 30వతేది న విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సదస్సును వృత్తిదారులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

టిడిపి కర్నూలు ఇంచార్జి టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి టిజి.భరత్ ప్రజలను కోరారు. శుక్రవారం నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో ఒక్కరోజు అన్న క్యాంటిన్ కార్యక్రమంతో పాటు సభ్యత్వం నమోదు , బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ కార్యక్రమంలో పార్లమెంటు అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పాల్గొన్నారు. టిజి భరత్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తాను గెలిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేవాడినన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి అన్న క్యాంటిన్లు ప్రారంభించాలని కోరారు. ఇక టిడిపి అభిమానులందరూ పార్టీ సభ్యత్వం తప్పకుండా తీసుకోవాలన్నారు. సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే టిజి. భరత్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఇబ్బందుల్లో ఉందన్నారు. వార్డుఇంచార్జి పామన్న, నగర అధ్యక్షుడు గున్నామార్క్, తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షుడు అబ్బాస్, నేతలు రవి కుమార్, సత్రం రామకృష్ణుడు, టిడిపి మహిళా విభాగం నగర అధ్యక్షులు రాజ్యలక్ష్మి, బాబ్జి పాల్గొన్నారు.



వెయిట్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్ : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి శాప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూలు నగరంలోని అవుట్‌డోర్ స్టేడియంలో ఉన్న వెయిట్ లిఫ్టింగ్ హాల్‌లో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా క్రీడా శాఖ సిఇఒ రమణ, న్యాయవాది శ్రీధర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహబూబ్‌బాషా, సెట్కూర్ మేనేజర్ సత్యనారాయణ, రీబోర్న్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ అధినేత సుమంత్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌లు హాజరై గెలుపొందిన విజేతలకు మెడల్స్‌ను బహుకరించారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ శిక్షకుడు యూసుఫ్ బాష , రంగన్న పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

జిఒ 1ని రద్దు చేయాలి

- వామపక్ష నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రోడ్లపై సభలు, సమావేశాలు నియంత్రిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1ని రద్దు చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఎఐవైఎఫ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సిపిఎం మండల కార్యదర్శి లింగన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సిపిఐ జిల్లా నాయకులు వీరేష్, విజయ్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మల్లికార్జున, చెన్నకేశవులు, తెలుగు నాడు కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో తెచ్చిన జిఒను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు తేవడం దుర్మార్గమని తెలిపారు. నాడే అన్ని వర్గాల ప్రజలతో పాటు మేధావులు, న్యాయవాదులు వ్యతిరేకించారని చెప్పారు. ఈ జిఒ ప్రజా ఉద్యమాలకు, ప్రజానీకానికి నష్టం కలిగిస్తుందని తెలిపారు. భోగి పండగ రోజున జిఒ కాపీలను దహనం చేస్తున్నట్లు చెప్పారు. వామపక్ష నాయకులు మణెమ్మ, నాగరాజు, టిడిపి నాయకులు శేషి రెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

తిప్పనూరులో క్రికెట్ పోటీలు

- క్రీడా దుస్తులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల


టీ షర్టులు పంపిణీ చేస్తున్న బీవీ

మండలంలోని తిప్పనూరు గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, మాజీ మంత్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో క్రీడలను ఆడాలని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, బేతాళ బడేసాహెబ్, తిరుపతయ్య నాయుడు, కులుమాల రాముడు, రమేష్ నాయుడు, రంగస్వామి నాయుడు, జైపాల్, రాంపురం రఫీక్, తిప్పనూరు గ్రామ నాయకులు రామకృష్ణ, రాఘవేంద్ర, ఏలియా పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్ త్వరగా పూర్తి చేయాలి

- ఎఒ ఆనంద్

ప్రజాశక్తి - చిప్పగిరి


సమావేశంలో మాట్లాడుతున్న ఎఒ ఆనంద్

మండలంలో రబీ పంటలు సాగు చేసిన ప్రతి రైతూ వివరాలను ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా త్వరగా పూర్తి చేయాలని రైతు భరోసా కేంద్రాల అసిస్టెంట్లను ఎఒ ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం చిప్పగిరి వ్యవసాయ కార్యాలయంలో ఎఒ ఆనంద్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా మండలి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు రబీ పంటలకు గాను 12,178 ఎకరాలు ఈ-క్రాప్ బుకింగ్ జరిగిందని తెలిపారు. పిఎం కిసాన్‌కు ఈకేవైసీ చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే మీసేవ కేంద్రాల్లో చేసుకోవాలన్నారు. మండలంలో ఇప్పటివరకు 70 శాతం పూర్తయిందని తెలిపారు. 30 శాతం రైతులు ఈకేవైసి చేసుకోలేదని, వారు కూడా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం అందించే నష్టపరిహారం అందుతుందని చెప్పారు. ఎఇఒ రమాదేవి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు రంగస్వామి, సుబ్బరాయుడు, వంశీ, రాకేష్, ప్రతాప్, జ్యోతిర్మయి, సునీత, మనోహర్, బాష పాల్గొన్నారు.

చక్కెర, కందిపప్పు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పేదలకు సబ్సిడీపై పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువుల్లో కంది పప్పు, చక్కెర, మంచి నూనె, గోధుమలు ఇవ్వాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.రాముడు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆహార భద్రత చట్టం కింద పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పేదలకు కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. ఇతర వస్తువులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పారు. జగనన్న బియ్యం పంపిణీ వాహనాల్లో పంచదార పంపిణీ చేయాలని కోరారు. సిఐటియు నాయకులు రాజు, రవికుమార్ పాల్గొన్నారు.

సినీ ప్రేక్షకుల నిలువు దోపిడీ

- **జిల్లా కేంద్రంలో కూడా లేని టికెట్ ధరలు**
- **200లకు టికెట్ విక్రయిస్తున్న వైనం**
- **తినుబండారాల్లోనూ కొరవడిన నాణ్యత**
- **స్పందించని తహశీల్దార్**

ప్రజాశక్తి - మంత్రాలయం

వినోదం కోసం తమ అభిమాన నటులు నటించిన సినిమా చూడాలని ఆశించిన ప్రేక్షకులకు టికెట్ ధరలు పెంచి థియేటర్ యజమానులు చుక్కలు చూపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో కూడా లేనివిధంగా ధరలు పెంచి ప్రేక్షకులను నిలువు దోపిడీ చేస్తున్నారు. సీనియర్ హీరోలు నందమూరి బాలకృష్ణ, చిరంజీవి నటించిన వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య సినిమాలు ఈనెల 12, 13న విడుదలయ్యాయి. సినిమా చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు పెంచిన ధరలను చూసి నిరాశకు గురవుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎంతైనా ధరలు చెల్లించి సినిమా చూసి వెళ్లే పరిస్థితి నెలకొంది. ఈనెల ధరలను నియంత్రించాల్సిన తహశీల్దార్ చంద్రశేఖర్ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని మాధవరం గ్రామంలో ఉన్న ఉదయ టాకీస్‌లో సంక్రాంతి పండగ సందర్భంగా ప్రేక్షకులకు ఈ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఇక సౌకర్యాల విషయంలో యాజమాన్యమే నాసిరకంగా తినుబండారాల తయారు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని, కనీసం రక్షిత మంచినీరు ఏర్పాటు చేయకుండా తూతూ మంత్రంగా ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో ఏర్పాటు చేయడం విమర్శలకు తావిస్తోంది. మరుగుదొడ్ల నిర్వహణలో ముక్కులు మూసుకునే దుస్థితి ప్రేక్షకులకు ఎదురవుతోంది. టికెట్ కొనుగోలులో నిలువు దోపిడీకి గురైన ప్రేక్షకులు శుభ్రత లేని నీరు తాగలేక నీటి బ్యాటిల్‌ను కొనుగోలు చేసి దాహం తీర్చేకుంటున్నారు. వాహనాలకు పార్కింగ్ స్థలం లేకపోయినా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. జిల్లా కేంద్రం తరహాలో డబ్బులు వసూలు చేసి యాజమాన్యం సొమ్ము చేసుకుంటున్నా నియంత్రించాల్సిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సినీ ప్రేక్షకులు కోరుతున్నారు.


మాధవరంలో ఉన్న ఉదయ్ టాకీస్


బహుమతులు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి

వైఎస్ఆర్ అంతర్రాష్ట్ర వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ అంతర్ రాష్ట్ర పురుషులు, మహిళా వాలీబాల్ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం అందజేశారు. శుక్రవారం వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఫైనల్ పోటీలో గెలిచిన వారికి మొదటి బహుమతి చెట్నిపల్లె బి టీంకు రూ.40,116, రెండో బహుమతి చెట్నిపల్లె ఎ టీంకు రూ.30,116, మూడో బహుమతి గట్టు స్పైకర్స్‌కు రూ.20,116, నాలుగో బహుమతి బీదార్ వారికి రూ.10,116 అందజేశారు. వాలీబాల్ ఆర్గనైజర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, బాబా ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, పట్టణ అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్, కో ఆపరేటివ్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, విక్రమ్, సురాజ్, రఘు, గౌడ్, నరసప్ప పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో చెట్నిహల్లి విజేత

- అభినందనలు తెలిపిన రాంపురం రెడ్డి సోదరులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీల్లో చెట్నీహళ్లి వాలీబాల్ జట్టు విజేతగా నిలిచి ప్రశంసలు అందుకుంది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వాలీబాల్ జట్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ గెలిచి రూ.40 వేల ప్రైజ్ మనీ, ట్రోఫీని వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. విషయం తెలుసుకున్న రాంపురం రెడ్డి సోదరులు చెట్నీహళ్లి వాలీబాల్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, నియోజకవర్గానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు, ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు.

ఆసిల్ క్రాస్ బ్రీడ్ కోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

డిఆర్‌డిఎ, వైఎస్ఆర్ క్రాంతి పథం ద్వారా మంజూరయిన ఆసిల్ క్రాస్ బ్రీడ్ కోళ్లను వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం మండలంలోని ఎర్రకోట గ్రామంలో ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి నివాసంలో కోళ్ల పంపిణీ చేపట్టారు. దాదాపు 100 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు 100 యూనిట్ల ఆసిల్ క్రాస్ బ్రీడ్ కోళ్లను పంపిణీ చేశారు. ఈ సంద్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఎమ్మిగనూరు ఎంపిపి గొల్ల కేసన్న, ఎపిఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు ఇవ్వని ప్రభుత్వం

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

పేదలకు నిత్యావసర సరుకులు కూడా ఇవ్వని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని టిడిపి కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ కార్యదర్శి బుద్దారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గుంటెప్ప విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని 33వ వార్డు బోయగేరిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిరు పేదలు సైతం సంక్రాంతి పండగ ఆనందంగా జరుపుకోవాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'సంక్రాంతి కానుక' పేరుతో సరుకులు ఇచ్చేవారని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరిచిపోవడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చిందని, వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాశయ్య, గోపాల్, బొబ్బలమ్మ గుడి రామాంజిని, రాము, రాజు, లక్ష్మన్న, రాజు, జయ రామ్, క్లస్టర్, మాజీ కౌన్సిలర్ అంజి పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న టిడిపి నాయకులు

మంత్రిని కలిసిన కెసిటిఆర్ యూత్ సభ్యులు

- గ్రామ సమస్యలపై వినతి

ప్రజాశక్తి - హొళగుంద

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంను మండలంలోని ఇంగలదహల్ కెసిటిఆర్ యూత్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. గ్రామంలోని సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, శేఖర్‌లు మాట్లాడారు. గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎస్సీ కాలనీ నుంచి ప్రధాన రహదారి ఉందని, మరమ్మతులు చేపట్టాలని కోరారు. గ్రామంలోని బీసీ కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, నూతన డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పలు కాలనీల్లో సిసి రోడ్లు కూడా లేవని చెప్పారు. గ్రామంలో పబ్లిక్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇంటింటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేసి, జగనన్న కాలనిలో నీటి గుమ్మలు కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. యూత్ అసోసియేషన్ సభ్యులు మహానంది, మల్లేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ గోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని తాలూకా ఎస్ఐ గోపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం ఎమ్మిగనూరుకు వెళ్లే రహదారిలో ప్రయాణికులకు హెల్మెట్, సీట్ బెల్ట్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రమాదం తప్పదని, ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ ధరించి గమ్యానికి సురక్షితంగా చేరాలని తెలిపారు. వేగం ప్రాణానికే ప్రమాదమని, అందరూ లైసెన్సులు పొంది ఉన్నవారు వాహనాలు నడపాలని చెప్పారు. చాలామంది మద్యం సేవించి బైక్‌లు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఎవరూ మద్యం సేవించి వాహనాలను నడపకూడదని కోరారు.

టిడిపి నాయకుల మాటలు నమ్మొద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న జనరంజక పాలనను ఓర్వ లేక టిడిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 3వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి ఆధ్వర్యంలో గోకర్ జెండా ప్రాంతంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రతి గడపకూ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతవరకు అందుతున్నాయని తెలుసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలకు నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు, అవినీతి రహిత పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే చూసి ఓర్వ లేక విపక్షాలు లేని పోనీ విమర్శలు చేస్తున్నాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మరో సారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఆశిస్తున్నారని చెప్పారు. ఎలాగైనా అడ్డుకోవాలని టిడిపి, జనసేన నాయకులు కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. వారి ఎత్తు గడలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. ఎన్ని పార్టీలు ఏకమైనా ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు మహ్మద్ గౌస్, నరసింహులు, డైరెక్టర్లు మంజుల, రేణుక, సలీం, మస్తాన్, ధర్మన్న, కౌన్సిలర్లు చలపతి, చిన్న, నాయకులు ఆనంద్, శ్రీలక్ష్మి, బాలాజీ, కామాక్షి తిమ్మప్ప పాల్గొన్నారు.


ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

- మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి-ఆలూరు



రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ పండగ శుభాకాంక్షలు అని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో ఉన్నాయని తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లాలో భోగి, సంక్రాంతి పండగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని తెలిపారు. మకర సంక్రాంతి కాంతులతో ప్రతి ఇల్లూ సంక్షేమ సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని చెప్పారు. కనుమ కాంతులతో పల్లెసీమలు పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని ఆకాంక్షించారు.

15న హజరత్ హుస్సేన్ సాహెబ్ ఉరుసు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో హజరత్ హుస్సేన్ సాహెబ్ తాత ఉరుసు మహోత్సవం ఈనెల 15 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. 15న గంధం, 16న ఉరుసు మహోత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు దర్గాలోని సమాధులకు సుగంధ ద్రవ్యాలతో సమాధులపై పూలచాదర్ అలంకరించిన చాందినీలో పూల కలశాలతో, గుర్రం విన్యాసాలతో గంధాన్ని ఊరేగింపుగా దర్గాకు చేర్చి దర్గా పీఠాధిపతులు హుస్సేన్ సాహెబ్, చిన్న హుస్సేన్, ఉస్మాన్ బాష ప్రార్థనలు చేస్తారని తెలిపారు. ఉత్సవాలకు ఇతర జిల్లాలతో పాటు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు. దేగలపాడుకు చెందిన స్వామి వారి భక్తుడు ప్రకాష్ రెడ్డి మహోత్సవానికి తన వంతు విరాళంగా రూ.10 వేలను అందించారని తెలిపారు. చుట్టుపక్కల పల్లెల నుంచి వేలాదిగా భక్తులు హాజరు కావాలని కోరారు.

పారదర్శకంగా అంగన్వాడీ నియామకాలు

- ఐసిడిఎస్ పీడీ కుమారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ఐసిడిఎస్‌లో అంగన్వాడీ ఉద్యోగుల నియామకాలు పారదర్శకంగా చేపడుతున్నామని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెఎల్ఆర్‌కె.కుమారి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్, హెల్పర్ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి, సిడిపిఒలు సఫారున్నీసా బేగం, నిర్మలాదేవి, ఉమామహేశ్వరి, సావిత్రి దేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ కెఎల్ఆర్‌కె.కుమారి మాట్లాడారు. ఐసిడిఎస్ ద్వారా తల్లి, పిల్లలకు అందిస్తున్న సేవలపై అవగాహన, విద్యార్హత, స్థానికత ప్రామాణికంగా తీసుకొని అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఎలాంటి తప్పిదాలకూ తావివ్వకుండా జాగ్రత్తగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ముఖాముఖి ఇంటర్వ్యూ చేస్తున్నామని చెప్పారు. ఆదోని డివిజన్‌లో 9 అంగన్వాడీ టీచర్ పోస్టులు, 37 హెల్పర్ పోస్టుల నియామకానికి ఇంటర్వ్యూలు జరుపుతున్నామన్నారు. త్వరలోనే అభ్యర్థులకు ఎంపిక పత్రాలు అందజేసి విధుల్లో చేర్చుకుంటామని చెప్పారు. ఆదోని రూరల్‌లో 4 అంగన్వాడీ టీచర్ పోస్టులకు గాను 16 మంది దరఖాస్తు చేసుకోగా 15 మంది హాజరయ్యారని తెలిపారు. ఆదోని అర్బన్‌లో 7 హెల్పర్ పోస్టులకు 49 దరఖాస్తులకు గాను 47 మంది హాజరయ్యారని చెప్పారు. గోనెగండ్లలో 4 హెల్పర్ పోస్టులకు 18 దరఖాస్తులు రాగా 15 మంది హాజరయ్యారని తెలిపారు. ఎమ్మిగనూరులో 5 టీచర్ పోస్టులకు 14 దరఖాస్తులు రాగా 13 మంది హాజరయ్యారని చెప్పారు. ఎమ్మిగనూరులో 9 హెల్పర్ పోస్టులకు 21 దరఖాస్తు రాగా 19 మంది హాజరయ్యారని తెలిపారు. ఆదోని అర్బన్ ఐసిడిఎస్ సూపరింటెండెంట్ శంకర్ పాల్గొన్నారు.


అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

యువగళం గోడపత్రిక విడుదల

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టే 'యువ గళం' గోడపత్రికలను టిడిపి రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు విడుదల చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసేందుకు 400 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రాభివృద్ధి కోసం ఎలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలో తెలియజేస్తారని చెప్పారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. టిడిపి యువత సిద్ధప్ప, రామలింగ, కృష్ణ, సురేష్, రామాంజి పాల్గొన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- సర్పంచి అయ్యమ్మ

ప్రజాశక్తి-కోసిగి రూరల్

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచి సంజీపోగు అయ్యమ్మ కోరారు. శుక్రవారం కోసిగి మేజర్ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కోసిగిని పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు వార్డు సభ్యులు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని, చెత్తకుండీలోనే వేయాలని తెలిపారు. గ్రామంలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. వైసిపి సీనియర్ నాయకులు మాణిక్య రాజు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచి అయ్యమ్మ

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- **టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య**
- **రౌడూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'**

ప్రజాశక్తి - కౌతాళం

వైసిపి మూడేళ్ల పాలనలోనే రాష్ట్రం అధ్వాన పరిస్థితుల్లో ఉందని, రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి మంత్రాలయం సీనియర్ నాయకులు ఉల్లిగయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని రౌడూరు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ నిధులను మళ్లించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. నిధులు మళ్లించడంతో సర్పంచులు గ్రామాల్లో తలదించుకునే పరిస్థితి నెలకొందన్నారు. మౌలిక సదుపాయాల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అభివృద్ధి లేక గ్రామాలు వెలవెలబోతున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసినందుకు ప్రజలు పశ్చాతాప పడుతున్నారని తెలిపారు. ప్రజలు మార్పు కోరుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు పాలన వస్తుందన్నారు. టిడిపి అధికారంలో వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. సురేష్ నాయుడు, సిద్ధప్ప, బుడదొడ్డి నజీర్, కృష్ణ, రామలింగ, సురేష్, లింగేష్ పాల్గొన్నారు.


రౌడూరులో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య


క్రీడాకారులకు టీ షర్టులు అందజేస్తున్న ఆల్ఫ్రెడ్ రాజు, వీరారెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు

- మేఘన స్పోర్ట్స్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు తెలిపారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా వైఎస్ఆర్ అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీల్లో పాల్గొన్న మహిళా కబడ్డీ క్రీడాకారులకు మేఘన స్పోర్ట్స్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు చేతులమీదుగా టీషర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసాన్ని, సోదర భావాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. మహిళలకు టీ షర్టులు స్పాన్సర్ చేసిన వీరారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్గనైజర్ రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు అజిత్, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

వలసలు వద్దు... ఉపాధే ముద్దు : సర్పంచి

ప్రజాశక్తి - దేవనకొండ

కూలీలు వలసలు వెళ్లవద్దని, ఉపాధి కల్పిస్తామని సర్పంచి అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామంలోని కూలీలు ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు వలసలు వెళ్లకుండా ఉన్న చోటనే పని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉపాధి దినసరి కూలీ రూ.257 ఉందని గుర్తు చేశారు. కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సీనియర్ మేటీ మధు, వైసిపి నాయకులు నాగన్న, ఏసేపు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ఎస్ఐ విజయ్ కుమార్

- వాహన చోదకులకు అవగాహన

ప్రజాశక్తి - హాలహర్వి

వాహనచోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం హాలహర్వి క్షేత్ర గుడి చెక్ పోస్టు వద్ద రోడ్డు భద్రతపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత నియమాలు తెలియకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, పెద్ద వాహనాలకు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. అతివేగం వల్ల వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని తెలిపారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజులపాటు తెలుగు వారు జరుపుకునే ఈ సంక్రాంతి పండుగను సాంప్రదాయ బద్ధంగా, కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



జాతీయ ఆర్చరీకి నవనీత్ ఎంపిక

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

ఇటీవల విజయవాడలో జరిగిన అండర్-9 రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జనవరి 14 న విజయవాడ లో జరుగబోయే 5వ జాతీయ స్థాయి అండర్ -9) చెరుకూరి లెనిన్ వోల్గా ఆర్చరీ ఛాంపియన్‌షిప్ లో ప్లాటినం పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న ఎస్ నవనీత్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రవి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఎన్ నవనీత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం శుభ పరిణామం అన్నారు. జాతీయ స్థాయిలో సత్తాచాటి ఆంధ్ర ప్రదేశ్ ,కర్నూల్ కు కీర్తిప్రతిష్టలు తీసుకుని రావాలి అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లాస్ ఇంచార్జి ,విలువిద్య కార్యదర్శి , కోచ్ నాగరత్నమయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జాతీయ నాటకపోటీలకు శ్రీకృష్ణ కమలపాలిక ఎంపిక

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

2023 మార్చి 20 నుంచి మిర్యాలగూడ సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో మిర్యాలగూడలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి పద్య నాటకాలకు 'శ్రీకృష్ణ కమలపాలిక" పద్యనాటకం ఎంపికైనట్లు టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య తెలిపారు. ఈమేరకు నిర్వాహకులు సమాచారం అందించారన్నారు. నాటకానికి రచన పల్లేటికుల శేఖర్ దర్శకత్వం పత్తిఓబులయ్య వ్యవహరించారు. గత సంవత్సరం బుర్రా సాయి, మాధవ్ నిర్వహించిన పోటీల్లో ఈ నాటకం వెండి వీణను అందుకుంది.

'ఉక్కు' అమ్మకాన్ని నిరసిస్తూ భోగి మంట

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించడాన్ని నిరసిస్తూ విశాఖ జిల్లా మద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియం జంక్షన్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం రాత్రి భోగి మంట వేశారు. సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి, వార్వా, నివాస్, ఎస్ఎఫ్ఐలతో పాటు పలు సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. భోగిమంటలో ఒక్కో కట్టె వేస్తూ 'సేవ్ వైజాగ్ స్టీల్, స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం, ప్లాంట్‌ను ప్రయివేటీకరించొద్దు, అమ్మేదెవడురా.. కొనేదెవడురా..' అంటూ నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో - ఆర్డినేషన్ కమిటీ కో-కన్వీనర్ కెఎం.కుమార్ మంగళం మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించి రెండేళ్లు అవుతోందని, నాటి నుండి నేటి వరకూ పెద్ద ఎత్తున ఉద్యమం సాగుతోందని తెలిపారు. ఉక్కు పోరాటం ప్రజా ఉద్యమంగా మారుతోందన్నారు. సంక్రాంతికి ముగ్గులు వేసి సేవ్ స్టీల్‌ప్లాంట్ నినాదాలు రాయాలని పిలుపునిస్తే దానిని ప్రజలు అందిపుచ్చుకున్నారన్నారు. శనివారం వేసే భోగి మంటల్లో కూడా ప్రతి ఇంటి నుంచి ఒక కట్టె, పిడక వేసి ఉక్కుపై మోడీ ప్రభుత్వ చర్యను నిరసించాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మే ప్రతిచర్యనూ ప్లాంట్ కార్మికులు, విశాఖ ప్రజలు తిప్పికొడుతున్నారని తెలిపారు. ప్లాంట్ అమ్మకపు బాధ్యతను బిజెపి ప్రభుత్వం ఎంపి జివిఎల్.నరసింహారావుకు అప్పగించడంతో విశాఖకు ఆయన తరుచూ వస్తున్నారన్నారు. ప్లాంట్ ప్రయివేట్‌పరమైతే బిజెపిని, ఆ పార్టీ నాయకులను ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.మణి, కృష్ణారావు, ఐద్వా నాయకులు కె.కుమారి, లలిత, డివైఎఫ్ఐ నాయకులు తులసీ, కెజె.రావు, వార్వా, పెన్షనర్ల సంఘం నాయకులు వి.తులసీరాం, చలపతి, త్రినాధరావు, దేముడు, పిఎన్ఎం నాయకులు ఎం.చంటి, పివి.రమణ పాల్గొన్నారు.



'సేవ్ వైజాగ్ స్టీల్' అని నినదిస్తూ భోగి మంట వేస్తున్న ప్రజా సంఘాల నాయకులు



జిజిహెచ్ లో రోగుల అవస్థలు

స్ట్రెక్చర్ లు లేక రోగులను భుజాలపై తీసుకెళుతున్న బంధువులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు తగినన్ని స్ట్రెక్చర్లను ఏర్పాటు చేయాలని సిపిఎం నగర నాయకులు అబ్దుల్ దేశాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిజిహెచ్‌లో రోగులను వారి సహాయకులు తమ భుజాలపై తీసుకు వెళ్తున్న దశ్యాలను అబ్దుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ఆసుపత్రికి దాతలు అనేక మంది వీల్ చైర్లను, స్ట్రెక్చర్లను విరాళంగా అందజేసినా రోగుల బాధలు తీరడం లేదన్నారు. ఆసుపత్రి పాలకవర్గం ఎప్పటికప్పుడు రోగులకు అవసరమైన స్ట్రెక్చర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్యాజువాలిటి దగ్గర స్ట్రెక్చర్ లేక పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్లో వేల లక్షల రూపాయలు రోజుకు ఖర్చు పెడుతున్నారు కానీ పేషెంట్ తీసుకోవడానికి స్ట్రెక్చర్ లేక రోగిని వారి సహాయకులు భుజాలపై తీసుకెళుండటం బాధాకరమన్నారు. వెంటనే స్పందించి కలెక్టర్ కోటేశ్వరరావు, ఆసుపత్రి సూపరిన్‌టెండెంట్ డాక్టర్ జి నరేంద్రనాథ్ రెడ్డి స్ట్రెక్చర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీలకు నాణ్యమైన కందిపప్పుసరఫరా

డిఎస్ఒ రాజా రఘువీర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పు సరఫరా చేస్తున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్ పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని కండేరి లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో డిఎస్ఒతో పాటు సిడిపిఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో నిల్వ ఉన్న కందిపప్పును డిఎస్ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో మధ్యాహ్నం భోజనం లో కందిపప్పుతో తయారుచేసిన వంటను రుచి చూశారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన కందిపప్పును మాత్రమే సరఫరా చేస్తున్నామన్నారు. నాసిరకమైంది ఎక్కడ సరఫరా చేయడం లేదన్నారు. ఈ కందిపప్పుపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మరాదన్నారు. ఏదైనా లోపాలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని ఆయన అంగన్వాడీ కార్యకర్తలను కోరారు.

సోషల్ ఆడిట్ రికవరీ సొమ్ము జమ

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ పథకంలో జరిగిన సోషల్ ఆడిట్లో రికవరీ సొమ్ము త్వరగా జమ చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో తన చాంబర్లో సోషల్ ఆడిట్ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన సోషల్ ఆడిట్‌లో అవినీతి బట్టబయలు అయినటువంటి వాటి వివరాలను త్వరగా నివేదిక అందజేయాలన్నారు. రికవరీ సొమ్ములపై కూడా దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి సిద్ధ లింగమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఇదేం ఖర్మరాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నాయకులు

వైసిపి పాలనలో కష్టాల్లో ప్రజలు : టిడిపి

ప్రజాశక్తి-తుగ్గలి

వైసిపి పాలనలో ప్రజలు తీవ్రమైన కష్టాల్లో ఉన్నారని టిడిపి పత్తికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.శ్యాంబాబు అన్నారు. మండలం పరిధిలోని నునుసరాల్ల గ్రామంలో టిడిపి పత్తికొండ నియోజకవర్గ కెఇ.శాంబాబు ఆదేశాల మేరకు శుక్రవారం ఇదేం కర్మ కార్యక్రమాన్ని టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తిరుపాలు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారన్నారు. ప్రజలపై భారం మోపడంతో ఉక్కిరి బిక్కిరి కావలసిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే రాష్ట్రం ఆర్థిక నష్టాన్ని భరించక తప్పదు అన్నారు. ఇప్పటికే బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్పొరేషన్ల ద్వారా రుణాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జి ప్రతాప్ యాదవ్, దేవదాసు రామాంజనేయులు, మహేష్ గౌడ్, పాల్గొన్నారు.

వైద్యుల సూచనలు పాటించాలి...

ప్రజాశక్తి- మద్దికెర : పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నాగేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యడవలి గ్రామం లో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న, మంచాన పడ్డ వారి ఇంటి కెళ్ళి ఉచి తంగా మందులు అందజేశారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, నివారణ చర్యలపై అవ గాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, 104 వైద్యులు బెన్ సజీవ్, హెల్త్ ప్రొవైడర్ దివ్య, ఆరోగ్య కార్యకర్తలు ప్రకాష్ రావు, నాగమణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు



భూ సర్వే ని పారదర్శకంగా చేయండి: ఆర్‌డిఓ

ప్రజాశక్తి-తుగ్గలి

మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న భూ సర్వేను పారదర్శకంగా చేయాలని పత్తికొండ ఆర్‌డిఓ మోహన్ దాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని విఆర్ఒలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆర్‌డిఓ మాట్లాడుతూ గ్రామాలలో భూ సర్వే చేసే సమయంలో రైతులకు సమాచారం అందించి భూ సర్వే ని చేపట్టాలన్నారు. భూ సర్వేలో వీఆర్వోలు కచ్చితంగా రైతులకు హద్దులు చూపించాలన్నారు. ఇప్పటికే పత్తికొండ నియోజకవర్గం లోని చాలా గ్రామాలలో భూ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. తహసిల్దార్ రవి, డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, మండల సర్వేయర్ గాదలింగప్ప మండలంలోని విఆర్ఒలు పాల్గొన్నారు.



ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట : ఎమ్మెల్యే సుధాకర్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పంట పండుతోందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె. సుధాకర్ అన్నారు. కర్నూలు మండలం దిగువపాడు గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనకు గ్రామ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే దిగువపాడు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, లబ్ధి పొందినవారికి సంక్షేమ పథకాల బుక్‌లెట్స్‌ను అందజేశారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో ఇళ్ల వద్దకే పథకాలు వచ్చేలా జగనన్న పాలన సాగుతోందని చెప్పారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు సంక్షేమ పథకాలు ఆగవని తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు నీరాజనం పలుకుతున్నారని తెలిపారు. జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మరొక్కమారు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ, వైస్ఎంపిపి నెహెమ్యా, జడ్‌పిటిసి ప్రసన్నకుమార్, ఉల్చాల గ్రామసర్పంచి విద్యాసాగర్, పసుపుల, గార్గేయపురం వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్లు శేషిరెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణవేణి, ఎంపిడిఓ భాస్కర్ నాయుడు, ఎఇఓ రవి మోహన్ రెడ్డి, పలువురు అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

మాట్లాడినంత సులువు కాదు గెలవడం

పవన్ కళ్యాణ్ మాటలు హద్దుమీరుతున్నాయి-హెచ్చరించిన మద్దూరు సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మీటింగులలో మాట్లాడినంత సులువు కాదు ఎన్నికలలో గెలవడమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ ,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు హితవు పలికారు. ప్రజల మద్దతు లేని అవకాశవాదులే పొత్తుల కోసం వెంపర్లాడుతారని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి బోస్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో జగన్ బలపర్చిన ఒక సామాన్యుడు చాలు పవన్‌కళ్యాణ్‌ను ఓడించడానికి అంటూ హెచ్చరించారు. ప్రజల మద్దతు సంపాదించుకోలేక అసహనంతో పవన్ కళ్యాణ్ హద్దులు మీరి మాట్లాడుతున్నారని అన్నారు. దాదాపు 10 సంవత్సరాల నిరంతరం ప్రజల్లో ఉండి ఎన్నో కష్టాలను ఎదుర్కొని గత ఎన్నికల్లో అత్యధిక శాతం ప్రజల మద్దతు పొంది 150 మంది ఎమ్మెల్యేలను 23 మంది ఎంపిలను ఒంటరిగా గెలిపించుకున్న దమ్మున్న జననేత జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. పవన్ కళ్యాణ్ ఈ జన్మలో రాజకీయాల్లో జగన్ మోహన్ రెడ్డి స్థాయికి చేరుకోలేడని బోస్ అన్నాడు. సినిమా హీరో కాబట్టే ఆయన మీటింగులకు కొందరు అభిమానులు వస్తున్నారు తప్ప ఆయన గొప్ప ప్రజానాయకుడు అని ఎవరూ అనుకోవడం లేదని చెప్పారు. ప్రజల మద్దతు లేని చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ లాంటి వారు ఎంత మంది కలిసి వచ్చినా వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయాన్ని, జగన్ మోహన్ రెడ్డి విజయ సునామిని అడ్డుకోలేరని ఆయనధీమా వ్యక్తంచేశారు. గతం కంటే వచ్చే ఎన్నికల్లో ప్రజల సంపూర్ణ ఆశీస్సులతో అద్భుత విజయం సాధించి వైఎస్.జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని సుభాష్ చంద్రబోస్ ఆశాభావం వ్యక్తంచేశారు. చంద్రబాబు నాయుడు పవణ్ కళ్యాణ్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికల్లో ఇద్దరినీ ప్రజలు ఓడించడం ఖాయమని ఆయన తెలిపారు.

రాష్ట్ర జిమ్నాస్టిక్స్‌లో జిల్లాకు పతకాలు

ప్రజాశకి-కర్నూల్ స్పోర్ట్స్

విశాఖపట్నం జిల్లాలో ఈనెల 8 నుండి 10 వరకు జరిగిన శాప్ రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జిమ్నాస్టిక్ క్రీడాకారులను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సిఇఒ రమణ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహబూబ్ బాషా, కర్నూలు నంద్యాల జిల్లాల ప్రధాన శిక్షకులు ఎంఎన్‌వి.రాజు, నటరాజరావులు అభినందించారు. సిఇఒ రమణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జిల్లా జిమ్నాస్టిక్ క్రీడాకారులు పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. అనతరం రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్ పవన్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని స్థానిక ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో డివైఎఫ్ఐ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో విక్రమ్ అధ్యక్షతన క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ శంకర్, న్యూ సిటీ కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డివైఎఫ్ఐ ఐక్యత కొరకు ఆటలు యువతమైత్రికి బాటలు - డివైఎఫ్ఐ అని నినాదంతో ప్రతి సంవత్సరం ఆటల పోటీలు నిర్వహిస్తుందని తెలిపారు. సంక్రాంతి పండుగను ఎవరింట్లో వాళ్ళు కాకుండా అందరూ ఐక్యంగా జరుపుకోవాడానికి ఆటలు, పాటల పోటీలు తోడ్పడతాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆటలను పేదలకు దూరం చేసే విధంగా శాప్ నిర్ణయం తీసుకోవడాన్ని ఈ సందర్భంగా తప్పుపట్టారు. తక్షణమే క్రీడ మైదానాల ప్రవేశికరణ పే అండ్ ప్లే ఆప్షన్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నవీన్ భరత్ అమర్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వై.నగేష్





క్రీడలను ప్రారంభిస్తున్న రమేష్ కుమార్

సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ కుమార్, వైసిపి సోషల్ మీడియా పార్లమెంట్ ఇంచార్జ్ ప్రదీప్ రెడ్డి, డివైఎఫ్ఐ మాజీ కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు క్రాంతి కుమార్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకులు నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, జనసేన నాయకులు సందీప్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్, డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యమానికి డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్, ప్రదీప్ రెడ్డి, క్రాంతి కుమార్, నాగరాజు, నరసింహ, తదితరులు మాట్లాడుతూ డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐలు నిరంతరం యువకుల, విద్యార్థుల హక్కుల కోసం పోరాటాలు నిరహించడమే కాకుండా వారిని క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సహిస్తూ సమాజ మార్పుకు కృషి చేస్తుంటాయని అన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పోటీలు నిర్వహించడం పోటీలో పాల్గొన్న క్రీడా కారులు ప్రోత్సహించడం ద్వారా అనేకమంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించ్చారని తెలిపారు. **కొత్తపల్లి :** దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, యువతకు చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమని సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శివపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మొదటి బహుమతి రూ.7,016లను సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, రెండవ బహుమతి రూ.5,016లను కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, మూడవ బహుమతి రూ.3,016 లను నాగార్జున యాదవ్ గెలుపొందిన జట్లలకు ప్రైస్‌మని ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



మహానంది తహశీల్దార్ కార్యాలయంలో ఏం జరుగుతోంది ?

ప్రజాశక్తి - మహానంది

మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏం జరుగుతోంది? అనేది ఉన్నత అధికారులు రహస్యంగా విచారణ చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఇప్పటికే పలు దినపత్రిక లలో పాటు సోషల్ మీడియాలో వస్తున్న వరుస కథనాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. కొందరు రైతులకు సంబంధించి రికార్డులు పరిశీలించిన అనంతరం మార్పులు చేర్పులు చేస్తున్న సందర్భంలో ఒకవైపు మాత్రమే చూస్తున్నారని రెండో వైపు చూడకుండా ఒంటెద్దు పోగడతో వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులు ట్యాంపరింగ్ జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆన్లైన్లో పొలాలను తొలగించడం, చేర్చడానికి సంబంధించిన వారికి ఎలాంటి ఆర్డర్స్ లేదా ప్రొసీడింగ్స్ ఇవ్వకుండానే ఆన్లైన్లో తమకు కావాల్సిన వ్యక్తులకు నమోదు చేస్తున్నట్లు ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. వ్యవసాయ భూమిని ఆన్లైన్లో ఒకరి నుండి మరొకరికి కేటాయించే ముందు చివరిసారిగా ఎలాంటి నోటీసులు లేదా ఆర్డర్స్ సంబంధిత వ్యక్తులకు లేదా రైతులకు ఇవ్వకుండా ఆన్లైన్ నుంచి తొలగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నత స్థాయి అధికారులకు కూడా ఎలాంటి సమాచారం అందజేయడం లేదని అందుకే విమర్శల పాలవుతున్నారని ఇలాంటి వాటిపై సమగ్ర విచారణ జరిపిస్తే పలు ఆసక్తికర విషయాలు అనధికారిక లావాదేవీలు బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



రోడ్డు టాక్స్ ఉత్తర్వులు రద్దు చేయాలి

: ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్

ప్రజాశక్తి - బేతంచర్ల

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన త్రైమాసిక రోడ్ టాక్స్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐ ఆర్‌టిడబ్ల్యూఎఫ్) నంద్యాల జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేతంచెర్ల పట్టణం పాత బస్టాండు భారత్ బేకరీ సెంటర్లో సిఐటియు పట్టణ కార్యదర్శి సంజీవ నాయుడు ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు బి రామాంజనేయులు అధ్యక్షతన శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం కోవిడ్ కాలం నుండి రవాణా రంగం పూర్తిగా సంక్షోభంలో కురుకుపోయిందని, రవాణా రంగం పరిస్థితి ఇలాగా ఉంటే ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం 'మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు' రవాణా రంగంపై భారాన్ని వేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సరికాదన్నారు. లారీ, ఆటో, టాక్సీ వాహనాలను నడిపే లక్షలాది మంది డ్రైవర్లు రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ప్రభుత్వం జారీచేసిన రోడ్ టాక్సీ ప్రభావం వల్ల వాహనాల యజమానులు ఒకపక్క వాహనాలకు ముఖ్యంగా లారీ యజమానులకు బాడుగలు లేక వాహనాలు తిప్పలేక లారీలపై తీసుకున్న ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక అనేక మంది ఇబ్బంది పడుతూ లారీలను షెడ్యూల్లోనే ఉంచిన పరిస్థితి ఉందన్నారు. తక్షణమే రోడ్ టాక్స్ విధానాన్ని జీవో నంబర్ 21 వెంటనే రద్దు చేయాలని, లేదంటే లారీ యజమానులతో పాటు ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ ఉద్యమాలను చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కలాం, వెంకటేష్ నాయక్, స్వామి నాయుడు, వెంకటరాముడు, బాలయ్య, శ్రీనివాసులు, మద్దిలేటి స్వామి, వినోద్, విష్ణు, డి రాజు, హసన్, బాష, మల్లయ్య, పెద్దన్న, కార్మికులు పాల్గొన్నారు. **డోన్ :** పెంచిన త్రైమాసిక రోడ్డు ట్యాక్స్ ఉత్తర్వులను రద్దు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, మండల కోశాధికారి బి.నాగమద్దయ్య,ఉపాధ్యక్షులు లక్ష్మన్న, మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్ రెడ్డి,శివరాం,డోన్ మండలం లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుగుణాకర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎంవిఐ కార్యాలయం దగ్గర డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించా రు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానుల సంఘం కోశాధికారి తిమ్మారెడ్డి,సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,ఓనర్లు సుబ్బారెడ్డి, మల్లికార్జున, రంగారావు, పెద్దనాయక్, గోపాల్, చంద్రన్నగౌడ్,సునీల్,సుధాకర్, మోటర్ వర్కర్స్ యూనియన్ ఆదినారాయణ రెడ్డి,ఎర్రన్న, మధు,ఆర్టీసీ హైయర్ బస్సు యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు సుబ్బ య్య గౌడు,నాగరాజు, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు, మద్దయ్య,మహేష్,రంగడు, నాగేశ్వర రావు,సూరన్న,బాలు,తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-అవుకు

పంటలు సరిగా పండక చేసిన అప్పులు అధికం కావడంతో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు అవుకు పట్టణంలోని కుమ్మరిదొడ్డి వీధికి చెందిన దప్పిలి వెంకటరామసుబ్బారెడ్డి(40) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. తనకున్న మూడెకరాల పొలంతో పాటు అదనంగా మరో 10 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేయగా దిగుబడి సరిగా రాక అప్పులు అధికమయ్యాయి. చేసిన తీర్చలేక జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితికి వెళ్ళాడు. గమనించిన స్థా నికులు బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యు లు నిర్ధారించారు. మృతుని భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు.



మల్లన్నను దర్శించుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-శ్రీశైలం

కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై , మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబను శుక్రవారం దర్శించుకున్నారు. వారివెంట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందారెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఉన్నారు. కర్ణాటక రాష్ట్ర మంత్రులు గోవింద్ కార్జోల్, ముర్గేష్ నిర్ణాని, బాగల్‌కోట్ ఎమ్మెల్యే వీరన్న చారంతిమత్, రాయచూర్ ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, సిద్ధుశివాది, ఎఎస్. పాటిల్ స్వామివార్లను దర్శించుకున్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్‌పి కె. రఘువీర్‌రెడ్డి ఉన్నారు. ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న, అర్చకస్వాములు వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ఆలయ ప్రధాన ధ్వజస్తంభాన్ని దర్శించి నమస్కరించు కున్నారు. తరువాత రత్నగర్భ గణపతిస్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకుని రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భ్రమరాంబ దేవిని దర్శించుకున్నారు. తరువాత వారికి వేదాశీర్వచనములతో శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.



కర్ణాటక సిఎంకు హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం

శ్రీశైల క్షేత్రంలో శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి , శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానికి వచ్చిన కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై మధ్యాహ్నం 12.45 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై , మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప, క్యాబినెట్ మంత్రులు గోవింద్ కర్జోల్, మురుగేష్ నిర్ణాని ఉన్నారు. వారికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిలఎస్‌పి కె. రఘువీర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందారెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, బాగల్‌కోట్ ఎమ్మెల్యే వీరన్నచారంతిమత్, రాయచూర్ ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, కర్ణాటక ఎమ్మెల్యే సిద్ధు శివాది, ఎఎస్. పాటిల్ , రాష్ట్రీయ ధర్మ జాగృతి మహాసమ్మేళన ప్రతినిధులు జగదీష్, గురురాజ్ చారంతిమట్, హర్షగుట్టేదార్, కౌశిక్, బసయ్య మహాలింగపురమత్, ప్రశాంతి దుగ్గతిమత్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

నిత్య అన్నదాన మందిరాన్ని ప్రారంభించిన కర్ణాటక సిఎం

అనంతరం టోల్‌గేట్ సమీపంలోని బసవేశ్వర వీరశైవ విద్యావరదాక్ సంఘ నిత్యఅన్నదాన మందిరాన్ని కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవ రాజు బొమ్మై, మాజీ ముఖ్య మంత్రి యడ్యూరప్ప ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం దాదాపు 400 గదులతో భక్తులకు వసతి ఏర్పాటు కానుంది. అనంతరం కంబి మండప స్థలాన్ని పరిశీలించిన కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై కంబి మండప స్థలంలో సంస్కృత పాఠశాల, వేదపాఠశాల, వైద్యశాల భవనాలు నిర్మించనున్నారని తెలిపారు.





కౌన్సిలర్ తబ్రేజ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన రవి చంద్ర కిషోర్ రెడ్డి

సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే శిల్పా పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణం నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఎస్. తబ్రేజ్ సొంత నిధులతో వార్డు ప్రజలకు ఉచితంగా సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నీసా, కౌన్సిలర్ అబ్దుల్ సమద్, కో ఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లగిసెట్టి సబ్బగురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. వార్డు ప్రజలకు అండగా ఉండి సంక్రాంతి పండుగకు వారికి ఉచితంగా సరుకులను పంపిణీ చేయడం అభినందనీ యమన్నారు. తన తండ్రి శిల్పా మోహన్ రెడ్డి నంద్యాల ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేశారని, వాటిని స్ఫూర్తిగా తీసుకొని వార్డులో సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమని, తబ్రేజ్ డబ్బున్న షావుకారి కాదని అయినా తనకున్న దాంట్లో కొద్దిపాటి డబ్బును సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. తన వార్డులో వైశ్య సామాజిక వర్గ ప్రజలు ఉన్నా తనను ఆదరించారని, తనకు టికెట్ ఇచ్చి కౌన్సిలర్‌గా నిలబెట్టిన శిల్పా మోహన్ రెడ్డి, శిల్పా రవిచంద్ర రెడ్డికి సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. 125 మంది వార్డు ప్రజలకు సంక్రాంతి కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల కుమార్, నాగ పుల్లయ్య, రామయ్య, కందాల కృష్ణమూర్తి, విజయ, బింగుమల్ల శ్యామ్, కటకం శశి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా పథకాలు అమలు : వైసిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బుగ్గానపల్లి తండా గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి బై ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల కంటే ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి వదలకుండా మర్చిపోకుండా సిఎం జగన్ అమలు చేస్తున్నారని అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో స్థానిక సమస్యలన్నిటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రుద్రవరం నారాయణ, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు నాగరాజు గూని నాగేశ్వరరావు తిరుమలేశ్వర్ రెడ్డి రామళ్లకోట కృష్ణుడు శేఖర్ అయ్యా ఎద్దులన్న రాజు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ తప్పనిసరి

- వ్యవసాయ అధికారి మోహన్ రావు
- జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ సలహా మండలి సమావేశాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పిఎం కిసాన్ నందు రైతులందరూ తమ ఆధార్‌తో అకౌంట్‌కు అనుసంధానం చేసుకోవాలని లేకపోతే పీఎం కిసాన్ డబ్బులు జమ కావని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా సంఘ సమావేశం శుక్రవారం చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్.బి.కె.ల ద్వారా ఇచ్చే ఎరువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నందు రైతులు తమ ఎరువులు, విత్తనాలను ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ల్యాబ్‌లో విత్తనాల జర్మినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సమావేశంలో ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, సలహా సంఘం సభ్యులు రంగేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, నరసింహారెడ్డి, సాయి సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు రాజ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి డి. విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొని, మాట్లాడారు. రైతులకు వ్యక్తిగత రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను అందించాలని, జింక్, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలను రాయితీపై ఇవ్వాలని తెలిపారు. **రుద్రవరం :** రైతులు సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండల సభ్యులతో శుక్రవారం ఆమె సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమావేశంలో సలహాల మండలి సభ్యులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** రబీ సీజన్లో సాగుచేసిన పంటల వివరాలను రైతు సోదరులందరూ ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి పేర్కొన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం మండల కేంద్రంలోని జనార్ధ స్వామి సమావేశపు హాల్ నందు నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కృష్ణ ముల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనిముట్లు అయినా థ్రిల్లర్ గొర్రు నూతన వ్యవసాయ పరికరాలను సబ్సిడీ ధరలకే రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీ వరకు ఈ కేవైసీ చేసుకోవచ్చని అన్నారు. సలహా మండలి కమిటీ సభ్యులు పశు వైద్యాధికారిని అనూష మాట్లాడుతూ పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకో వాలని, పెంపకం ద్వారా కుటుంబాల ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సునంద, విఏఏలు అయేషా, అశోక్, రైతులు పాల్గొన్నారు. **మిడుతూరు :** మిడ్తూర్ గ్రామములో మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. సలహామండలి సభ్యులు, నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు పి. విజయశేకర్, వ్యవసాయ అధికారి ఎం.పీరునాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు టి. అశోక్ పాల్గొని మాట్లాడారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు.



మాట్లాడుతున్న అధికారులు



11న జాతీయ లోక్ అదాలత్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఫిబ్రవరి 11 తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి బి .రాధా రాణి అన్నారు. ఈ మేరకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులతో, పోలీస్ అధికారులు, బ్యాంక్ అధికారు లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించే లోక్ అదాలత్‌లో రాజీ అయ్యే కేసులలో కక్షిదారులు తమ కేసులు పరిష్కరించుకోవాలని, ఇందుకు న్యాయవాదులు, పోలీస్ అధికారులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మురళీధర్, ఏపిపి ప్రభాకర్ రెడ్డి, ఏజిపి షడ్రక్, న్యాయవాదులు శివప్రసాదరావు, సుబ్బ రామిరెడ్డి, సుబ్బయ్య, రామచంద్ర యాదవ్, పట్టణ ఎస్సై తిమ్మయ్య, ఉయ్యాలవాడ ఎస్ఐ సత్యనారాయణ, బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన వారిని శిక్షించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - నందికొట్కూరు

అంబేద్కర్‌ను అవమాన పరిచిన రాయలసీమ యూనివర్సిటీ సూపరిడెంట్ ఎండి ఇస్మాయిల్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.రంగమ్మ, జిల్లా అధ్యక్షురాలు, సిఐటియుసి ఆర్ జయ రాణి డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరుల తో వారు మాట్లాడుతూ ఉన్నతమైన హోదాలో ఉండి, మద్యం మత్తులో తన తోటి విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుతో అంబేద్కర్‌ను దళితులను కించపరిచి మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో జూపాడు బంగ్లా ఐద్వా షేక్ మాలానిబి, కెవిపిఎస్ దళిత మహిళా సంఘం లక్ష్మీదేవి పాల్గొన్నారు.



ఉపాధి భరోసా కల్పించాలి : పిడి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

చెంచులకు ఉపాధి హామీ పథకాలు అందించి భరోసా కల్పించాలని డ్వామా పీడీ రామచంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం నాయిని చెరువు చెంచు గిరిజనులు చేస్తున్న ఉపాధి హామీ పనుల వద్దకు నాటు వేసిన వరి పొలాల గట్ల పైన ఎంతో రిస్కు తీసుకుని వెళ్లి ఆయన గిరిజనులు చేస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అడవి బిడ్డలతో సమావేశం ఏర్పాటు చేసి అడవిపై ఆధారపడకుండా వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉపాధి హామీ పనులు చేసుకుంటూ జీవనో పది పొందాలని తమ పిల్లలను బాగా చదివించుకోవాలని ఆయన కోరారు. మారుతున్న కాలంతో పాటు ఆదివాసి చెంచులు జీవన ప్రమాణాలు పెరగాలని ఆచరణ పద్ధతులు మార్పు చెందాలని ఆయన కోరారు. చెడు అలవాటులకు దూరంగా ఉండి పనులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్నపాడు గ్రామ పెద్దలు పిట్టం పెద్ద రామ సుబ్బారెడ్డి, రమణయ్య, ఏపీవోలు నాగార్జున, వసుధ, టిఏలు ప్రసాద్, స్వాములు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల : ఉపాధి కూలీల హాజరు శాతని పెంచాలని ఎడిఎ అన్వరాబేగం ఉపాధి సిబ్బందికి సూచించారు. మండలంలోని లక్ష్మాపురం గ్రామంలోని ఉపాధి పనులను, పండ్ల తోటలను పరిశీలించారు. ఈత సందర్భంగా ఎడిఎ అన్వరాబేగం మాట్లాడారు. వలసల పోకుండా ప్రతి కూలికి పని కల్పించాల న్నారు. ఎపిఒ మద్దిలేటి, ఇసి అశోక్,టిఎ శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెంచులతో మాట్లాడుతున్న డ్వామా పిడి



ధరలను బోర్డులో ఏర్పాటు చేయాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలోని వస్తు వ్యాపార షాపుల వద్ద తప్పనిసరిగా వస్తువు ధరలను బయట బోర్డు నందు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు ఆయన వ్యాపారస్తుల గురించి మాట్లాడుతూ శ్రీశైల మహా క్షేత్రం పరిధిలో ఏర్పాటు చేసుకున్న అన్ని షాపులు, హోటళ్లు, తదితర వ్యాపార సముదాయాలు కలిగిన యజమానిదారులు తమ షాపులలో అమ్మబడు సరుకులకు సంబంధించిన ధరలను తమ షాపునకు ముందు భాగంలో అందరికి కనిపించేలా ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా అధిక ధరలకు అమ్మితే శ్రీశైలం సర్కిల్ ఇన్స్పెక్టర్ 9121101192, శ్రీశైలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9121101193 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.





భృంగి వాహనంపై భోళా శంకరుడు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లు భృంగి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తులను ఆలయ రాజగోపురం ఉన్న ప్రధాన వీధుల్లో ఊరేగించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.



నీటి సమస్య తలేత్తకుండా చర్యలు

ప్రజాశక్తి - పగిడ్యాల

గ్రామంలోని మంచి నీటి సమస్య తలేత్తకుండా ప్రతేక చర్యలు తీసుకుంటున్నామని పంచాయితీ కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న అన్నారు. శుక్రవారం పగిడ్యాల గ్రామంలో ఎస్సీ కాలనిలో పైపు లైన్ మరమ్మతుల పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో పైపులైన్ లీకై నీరు వృధా పోతుందన్నా విషయం తెలుసుకొని తక్షణమే స్పందించి నీరు కలుషితం కాకుండా మరమ్మతులు చేశామన్నారు.


ఆర్థిక సాయం చేస్తున్న డాక్టర్ రామిరెడ్డి

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

కమలపురిలో నూతనముగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి డాక్టర్ రామిరెడ్డి రూ.25000 ఆర్థిక సహాయమును శుక్రవారం పట్టణంలో అందజేశారు. ఈ కార్యక్రమములో రవిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు రాముడు, బాలపుల్లయ్య, పెద్ద ఓబులేసు, ఖాసీం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పట్టణంలో వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఓ ప్రభావతి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ వార్డు హెల్త్ సెక్రేటర్లతో ఫ్రైడే డ్రైడే అనేమియా, సూస్టయినబ్ ల్ డెవలప్మెంట్ గోల్స్, మలేరియా తదితర అంశాలపై మునిసిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృత్తిదారుల అభివృద్ధికి నిధులు ఖర్చు చేయాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో చేతి వృత్తుల వారికి కేటాయించిన నిధులను వారి సంక్షేమానికి ఖర్చు చేయాలని ఏపి చేతి వృత్తుల సంఘం రాష్ట్ర నాయకుడు చందా వారి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, మేదరి సంఘం అధ్యక్షులు తిరుపతయ్య, టైలర్స్ యూనియన్ నాయకులు ఇమానియేల్, రజక వృత్తి దారుల సంఘం నాయకులు ధర్మయ్య, రామక్రిష్ణకౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు పి. మాబాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎన్. స్వాములు, బిసి సంఘం నాయకులు వీరన్నలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ ఏ. ధనుంజయ మీటింగ్ హాల్ నందు చేతి వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు వృత్తిదారుల అభివృద్ధికి రుణాలు మంజూరు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులను రుణాలు మంజూరు చేయకుండా రెండు సంవత్సరాల కాలం అయ్యిందన్నారు. ఈనెల 30వ తేదీన విజయవాడలోని రామవయ్య పార్కు ఎదురుగా ఉన్న మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సుకో తాలూ కాలోని అన్ని చేతి వృత్తిదారులందరూ పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని పేర్కొన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి డి. రామ్ నాయక్, నాయకులు ఏ. రణధీర్, ఏ. సురేంద్ర,మేదరి సంఘం కార్యదర్శి సిద్దయ్య, టైలర్స్ యూని యన్ నాయకులు గణపతి, రమణ, రజక వృత్తి సంఘం నాయకులు, శివుడు, సి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి యేసు రత్నం)

గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో ఎస్వీ నాగిరెడ్డి స్మారక గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శుక్రవారం గణపతి సచ్చిదానంద పీఠం పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామితో కలిసి విజయ మిల్క్ డెయిరి చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. 15 సంవత్సరాల క్రితం ఆళ్లగడ్డ మాజీ సర్పంచ్ స్వర్గీయ ఎస్వీ నాగిరెడ్డి అహోబిల క్షేత్రంలో గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమానికి 2.20 ఎకరాల భూమిని కానుకగా అందించారు. ఆ స్థలంలో గణపతి సచ్చిదానంద పీఠం వారు గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణానికి ముందుకు వచ్చారు. స్థలాన్ని కానుకగా ఇచ్చిన ఎస్వీ నాగిరెడ్డి పేరుతో గిరిజన సంక్షేమ పాఠశాల ను ఏర్పాటు చేయనున్నారు. త్వరగా పాఠశాల నిర్మాణం పనులు పూర్తి చేసి గిరిజన విద్యార్థుల



విద్యాభివృద్ధికి గణపతి సచ్చిదానంద పీఠం కృషిచేనుంది. అలాగే పాఠశాల నిర్మాణం అనంతరం వసతి గృహాలు ఏర్పాటు చేయాలని గణపతి సచ్చిదానంద పీఠం వారు నిర్ణయించారు. తన తండ్రి స్వర్గీయ ఎస్వీ నాగిరెడ్డి కానుకగా ఇచ్చిన స్థలంలో గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణానికి సచ్చిదానంద పీఠం వారు ముందుకు రావడం పట్ల విజయ డైరీ చైర్మన్ ఎస్. వి జగన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో అహోబిల క్షేత్రం ప్రధానార్చకులు వేణుగోపాలాచార్యులు, స్వర్గీయ ఎస్వీ నాగిరెడ్డి సతీమణి, ఆళ్లగడ్డ మాజీ సర్పంచ్ సోముల శివమ్మ, ఎస్వీ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా రాష్ట్రంలో అందరికీ ఇల్లు నిర్మాణం పేరుతో చేపట్టిన జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించి, ఇంటి నిర్మాణ సామగ్రి సిమెంట్, స్టీల్, ఇటుకలు,ఇసుక, కంకర, కిటికీలు,తలుపులు, లేబర్ వ్యయాన్ని పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.1 లక్ష 80 వేల నుండి 5 లక్షలకు పెంచాలని, టిడ్కో ఇండ్లను మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని రాష్ట్రవ్యాప్త దశల వారి పోరాటాలకు సమాయత్తం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడులు అన్నారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన గోడపత్రాల విడుదల కార్యక్రమంలో కే రామాంజనేయులు, ఎన్ రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎస్. సుంకయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోటారాముడు, వ్యకాసం జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా ఇళ్ల పూర్తి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు.

సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాల చిరకాల సొంతింటి కల దశాబ్దాలుగా నెరవేరక అధికారుల, పాలకవర్గాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. జగనన్న కాలనీ ఇంటి నిర్మాణ వ్యయాన్ని రూ.1.80 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని జనవరి 17 నుండి ఫిబ్రవరి 22 వరకు సంతకాల సేకరణ, విజ్ఞప్తులు, జిల్లా సదస్సు, ఫిబ్రవరి 22 న విజయవాడ లో జరుగు మహాధర్నా జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

బ్రిడ్జిని బాగు చేయండి

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని గిద్దలూరు గ్రామంలో మిక్కినేనిపల్లి లింగం దిన్నెకు వెళ్లే దారిలో నిమ్మ చెట్ల వాగు బ్రిడ్జికి మరమ్మతులు చేయాలని లింగం దిన్నె, మిక్కినేనిపల్లి, గిద్దలూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు. బ్రిడ్జి గుంతలు పడి పెద్ద పెద్ద రాళ్లు ఉన్నాయని, ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులను అడిగితే రిపేరు చేస్తాం అంటున్నారు కానీ ఇంతవరకు చేయలేదని వాహనదారులు, గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సార్లు వాహనదారులు క్రిందపడి గాయాలయ్యాయని వాహన చోదకులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిమ్మ చెట్ల వాగు బ్రిడ్జిని మరమ్మతులు చేసి ప్రయాణాన్ని సులభతరం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.





కార్మికుల హక్కుల కోసం పోరాటం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం

ప్రజాశక్తి - పాములపాడు

కార్మిక హక్కులకై సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సామన్న, సిఐటియు మండల కార్యదర్శి పరమేష్లు అన్నారు. శుక్రవారం పాములపాడు మండల కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకులు రామ్ నాయక్ అధ్యక్షతన సిఐటియు 17వ ఆలిండియా మహాసభలు బెంగళూరులో జరుగనున్న సందర్భంగా జెండాను జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం ఎగురవేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల, గ్రీన్ ట్యాక్స్లతో సంక్షోభంలో వున్న రవాణా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం రోడ్ట్యాక్స్ను భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కార్మిక హక్కులు లేబర్ కోడ్స్ వల్ల కార్పొరేట్లకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్స్ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంబానీ, ఆదానులకే సహకరించి విద్యుత్ సంస్థలను, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ చేసి కారు చౌకగా కట్టబెట్టాలని చూస్తుందన్నారు. మహాసభలో కార్మికుల, ప్రజల సమస్యలపై చర్చించి పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు విజయ్, మా భాష, శాలు, రాజేష్, శ్రీకాంత్, ఈదన్న, బాబు, స్వాములు, కపాకర్, సురేష్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

'సైకో సీఎం పోవాలి - సైకిల్ రావాలి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బనగానపల్లె

సైకో ముఖ్యమంత్రి జగన్ పోవాలి సైకిల్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సైకో పోవాలి సైకిల్ రావాలి పోస్టర్లను, టీ షర్టులను విడుదల చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి వీడియోను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం సర్వ నాశనం అయిందన్నారు. ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, తెలుగు యువత నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, మిట్టపల్లి సర్పంచ్ తులసి రెడ్డి ,యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, టాప్ కలాం, నాగేంద్ర రెడ్డి, రాయలసీమ సలాం, గడ్డం నాగేశ్వర రెడ్డి ,అర్షద్, గౌండ బాబు, మిట్టపల్లె నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఫాతేహాలు నిర్వహించిన బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణములోని పాత బస్టాండ్ దగ్గర ఉన్న హజరత్ సయ్యద్ మీర్ హషం అలీ ఖాద్రి సాహెబ్, బీసీ గుర్రెడ్డి కాలనీలో గల హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ ఖాద్రీ సాహెబ్, జుమ్మా మసీదు దగ్గర గల హజరత్ సయ్యద్ సిద్ధిక్ కలాల్ ఖాద్రి సాహెబ్ దర్గాలలో ఉరుసు మహోత్సవంల వైభవంగా జరిగింది. శుక్రవారం ఉరుసు మహోత్సవంలో హజరత్ సయ్యద్ హుస్సేనీ భాష ఖాద్రి శుత్తారి యమనీ సాహెబ్తో కలిసి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి లు దర్గాలలో ఫాతిహాలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి లు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి : టిడిపి

ప్రజాశక్తి - నందికొట్కూరు

రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో ప్రజలను వేధిస్తోందని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని బిజిన వేముల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీన గూగుల్ రెడ్డి, బిజినవేముల గ్రామం టిడిపి నాయకులు విజయ్ యాదవ్, మద్దిలేటి కిరణ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నందికొట్కూరు నియోజకవర్గం అది .కార ప్రతినిధి డాక్టర్ ఖాదరవాడ చిన్న వెంకట స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను వేధించడం సరికాద న్నారు. మధు గౌడ్ నారా యణ మైనార్టీ సెల్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సుల్తాన్, కుమార్ రెడ్డి, బాబులాల్, వెంకటరమణ, శివకుమార్ మహేంద్ర గౌడ్ పాల్గొన్నారు.



నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని చింతలపల్లి గ్రామంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహాన్ని టిడిపి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుండం నాగేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. చింతలపల్లి గ్రామంలోని ఎస్సీ,బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన జేఎల్ఆర్ ట్యాంకులను ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ వారు మాట్లాడారు. ఈ గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ రవణమ్మ, టిడిపి నాయకులు రవీంద్ర బాబు, వెంక టరెడ్డి, జయ ప్రకాష్, ఇదుర్ సాహెబ్, సుధాకర్ రెడ్డి, శివరాం రెడ్డి పాల్గొన్నారు.

'వాల్తేరు వీరయ్య' విజయం సాధించాలని పూజలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య చిత్రం మంచి విజయం సాధించాలని చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఆవుల నరసింహ ప్రతాప్ ఆధ్వర్యంలో 101 టెంకాయలను కొట్టారు. పట్టణంలోని చక్రపాణి సనిమా హాలులో వాల్తేరు వీరయ్య రిలీజ్ అవ్వడంతో శుక్రవారం తెల్లవారుజామున అభిమానులు భారీగా చేరారు. తెల్లవారు జామున 5గంటలకు 101టెంకాయలను కొట్టి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

సమిష్టి కృషితో గ్రామ సమగ్ర అభివృద్ధి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో సమిష్టి కృషితో గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని ఈర్ణపాడు పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ హక్ అన్నారు. శుక్రవారం గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం నూతనంగా గ్రామ కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈర్నపాడు గ్రామానికి అభివృద్ధి కమిటీ కన్వీనర్లుగా ఎర్రం గోపాల్ రెడ్డి, అంబటి కుమార్ రెడ్డి, చింతకుంట ఓబులమ్మలను ప్రభుత్వం నియమించిందన్నారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఎర్రంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవను అందించడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పిట్టం పెద్ద రామ సుబ్బారెడ్డి, రమణయ్య, వీఆర్వో అబ్దుల్ కలాం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వాణి డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

గప్రజాశక్తి - నందికొట్కూరు

2023 సంవత్సరం రైతు వాణి డైరీని, క్యాలెండర్లను బ్రాహ్మణకొట్కూరు సొసైటీ సింగల్ విండో చైర్మన్ మద్దూరు సర్వోత్తమ రెడ్డి, సొసైటీ సీఈవో అశోక్ కుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, సిఐటియు మున్సిపల్ టౌన్ కార్యదర్శి పి గోపాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంఘం నిరంతరం రైతుల కోసం పనిచేస్తుందని, మూడు నల్ల చట్టాల పైన కేంద్రం మెడ వంచి రద్దు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండలం రైతు సంఘం అధ్యక్షుడు వి ఏసన్న, కార్యదర్శి లింగన్న, ఉపాధ్యక్షులు టైలర్ నాగన్న, టి నరసింహులు, లింగస్వామి, సుబ్బన్న, రైతులు పాల్గొన్నారు.



నిర్బంధంగా ఉపాధ్యాయుల సర్దుబాటు : పిఆర్టియు

ప్రజాశక్తి - గోస్పాడు

ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో కేవలం రూ.2500 ఇచ్చి నిర్బంధంగా ఉన్నత పాఠశాలకు పంపించడం అన్యాయమని పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు విజయ రావు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ బదిలీ జరిగే లోపు పదోన్నపతులకు విల్లింగ్ ఇచ్చి వారికి జిల్లా యూనిట్గా తీసుకొని మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా సర్దుబాటు చేయాలని అన్నారు.

సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

గ్రామ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ తప్పనిసరిగా హాజరువేయాలని ఎంపీడీవో మధుసూదనరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అయిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని తద్వారా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డి భాగ్యలక్ష్మి, ఏవో వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి : జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ఆధార్ సేవలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెట్నికోట గ్రామ సచివాలయం నందు కొత్తగా మంజూరైన ఆధార్ ఎన్రోల్మెంట్ సెంటర్ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువురెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు, మిర్జాపురం సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



మహారాజ శ్రీ డోన్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.P.No.78/2022

షేక్ మహబూబ్ బాష, వయస్సు 34 సం॥లు,
తండ్రి షేక్ మహబూబ్వలి, R/o జలదుర్గం గ్రామము,
ప్యాపిలి మండలం. కర్నూలు జిల్లా,
ప్రస్తుతం నంద్యాల జిల్లా. ...అర్జీదారు

-Vs-

R1. సందు సుబ్బారెడ్డి, వయస్సు 55 సం॥లు, తండ్రి యస్.సుబ్బయ్య, R/o ఇంటి నెం.25-24-3-6 కొండపేట, డోన్ టౌన్ మరియు మండలం.
R2. ప్రవీన్, వయస్సు 45 సం॥లు, R/o వాసవి ఆటో మెబైల్స్, గుత్తిరోడ్, కొండపేట, డోన్ టౌన్ మరియు మండలం.
R3. గణేష్, వయస్సు 45 సం॥లు, R/o సాయి గణపతి టైర్స్, గుత్తిరోడ్, డోన్ టౌన్ మరియు మండలం.
R4. భాస్కర్ గౌడ్, వయస్సు 50 సం॥లు, R/o 25-132-2, కొండపేట, డోన్ టౌన్ మరియు మండలం.
R5. షేక్మాబు, వయస్సు 42 సం॥లు, తండ్రి ఎస్.పెద్ద హుస్సేన్, ఎన్.రాచర్ల గ్రామము, ప్యాపిలి మండలం, ప్రస్తుతం హనుమాన్ నగర్ కాలనీ, శంకరపల్లి గ్రామము, చెవెల్ల మండలం, రంగారెడ్డి జిల్లా.
R6. షేక్ పెద్ద దస్తగిరి బాష, వయస్సు 38 సం॥లు, తండ్రి ఎస్.పెద్దహుస్సేన్, ఎన్.రాచర్ల గ్రామము, ప్యాపిలి మండలం, ప్రస్తుతం హనుమాన్ నగర్ కాలనీ, శంకరపల్లి గ్రామము, చెవెల్ల మండలం, రంగారెడ్డి జిల్లా.
R7. దాసరి రామచంద్రుడు, వయస్సు 53 సం॥లు, తండ్రి నాగన్న, R/o ఇంటి నెం.1-137, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R8. టైలర్ బషీర్ @ బువ్వాజి, వయస్సు 39 సం॥లు, తండ్రి హుస్సేన్ పీరా, R/o జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R9. కందుకూరి రఘురామయ్య, వయస్సు 45 సం॥లు, ఇంటి నెం.4-179-ఎ, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R10. ఉదయకుమార్, వయస్సు 48 సం॥లు, తండ్రి సుబ్రమణ్యం, ఇంటి నెం.2-182, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R11. ఊరాకిలి బాష, వయస్సు 45 సం॥లు, తండ్రి దస్తగిరి, ఇంటి నెం.2-23-1, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R12. షేక్ మహబూబ్ బాష, వయస్సు 35 సం॥లు, తండ్రి చిన్న ఖాదర్ వలి, ఇంటి నెం.2-50, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R13. షేక్ ఖలీల్, వయస్సు 33 సం॥లు, తండ్రి చిన్న ఖాదర్ వలి, ఇంటి నెం.2-50ఎ, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R14. టి.పురుషోత్తం, వయస్సు 40 సం॥లు, తండ్రి టి.నారాయణ,ఇంటి నెం.4-173-2, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R15. కొమ్మరి కమ్మగిరిస్వామి, వయస్సు 50 సం॥లు, తండ్రి చిన్నరాముడు, ఇంటి నెం.4-211-4, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R16. తూర్పు నాటి చంద్ర, వయస్సు 33 సం॥లు, తండ్రి నారాయణ, ఇంటి నెం.4-202, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం,
R17. ఉన్నిగొర్ల మదు, వయస్సు 32 సం॥లు, తండ్రి శేఖర్, ఇంటి నెం.2-19-4, జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం.

...రెస్పాండెంట్లు 1 To 17

కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా, డోన్ టౌన్ & మండలం మరియు జలదుర్గం గ్రామం ప్యాపిలి మండలం గ్రామము ప్రజలకు తెలియజేయడం ఏమనగా పై నంబరు ఐ.పి.లో అర్జీదారు షేక్ మహబూబ్ బాష తండ్రి షేక్ మహబూబ్వలి జలదుర్గం గ్రామము, ప్యాపిలి మండలం, కర్నూలు జిల్లా ప్రస్తుతం నంద్యాల జిల్లా లారీల వ్యాపారములో వచ్చిన నష్టములవలన తనను దివాళాదారునిగా తీర్మాణం చేయమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు (ఐ.పి పిటిషన్) చేసినాడు. ఇందుపైన ఎవరికైనను ఆక్షేపణలు వున్న ఎడల 24-01-2023వ తేది పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 24-01-2023

ఎ.సి.వెంకటేశ్వర్లు,
అర్జీదారుపరం అడ్వకేట్,
డోన్, నంద్యాల జిల్లా.
సెల్: 9396388037

ఘనంగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - డోన్

సంక్రాంతి పండుగను పురష్కరించుకొని ఐద్వా,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సిపిఎం పట్టణ మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, నాగరాజు,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తెలుగు విజయ్లు పాల్గొని మాట్లాడారు. ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివరాం, భాస్కర్ రెడ్డి, రామాంజనేయులు, నాగమద్దయ్య, ఐద్వా నాయకురాలు మా దేవి, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఇర్ఫానా బేగం, సునీల్ ,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు అబీబ్ బాషా, నక్కి హరి మండల ఉపాధ్యక్షులు శ్రీను,సిపిఎం తారక రామ్ నగర్ శాఖ కార్యదర్శి అక్బర్ బాషా,శ్రీరామ్ నగర్ కాలనీ మహిళలు,యువత పాల్గొన్నారు. **బేతంచెర్ల :** సమాజంలోని మనుషులకు మానసిక ఉల్లాసం నింపడానికే క్రీడలు అని అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు జి శేబారాణి, సిఐటియు మాజీ మండల కార్యదర్శి జి వేణుగోపాల్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బేతంచెర్ల మండల కేంద్రంలోని డ్రైవర్స్ కాలనీ యందు సిఐటియు నాయకులు డి నాగేష్, ఎస్ రెహనా ఆధ్వర్యంలో మహిళలకు, చిన్నారులకు పరుగుపందెం, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందజేశారు. **నందికొట్కూరు :** పట్టణంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని 26వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వైసిపి యువ నాయకులు చంద్రమౌళి, వైస్ చైర్మన్ అర్షపోగు ప్రశాంతి, కౌన్సిలర్ మందడి వాణి, అఖిల్, జగనన్న సంక్రాంతి సంబరాలు ఆర్గనైజింగ్ కమిటీ స్వామిదాసు రవికుమార్, పెరుమాళ్ళ శ్రీనాథ్ పర్యవేక్షణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆర్గనైజింగ్ కమిటీ అర్షపోగు ప్రశాంతి, మందడి వాణి, చింత తులసమ్మ, నందికొట్కూరు పగిడ్యాల జడ్పీటీసీ పుల్యాల దివ్య, నందికొట్కూరు జడ్పీటీసీ కలీమున్నిసా, మిడ్తూరు ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, పగిడ్యాల ఎంపీపీ మల్లిశ్వరి, జూపాడుబంగ్లా ఎంపిపి సువర్ణమ్మ, కొత్తపల్లి ఎంపీపీ కుసుమలత, మున్సిపల్ చైర్మన్ సతీమణి దాసి అనసూయమ్మ, చంద్రమౌళి సతీమని సలోమి, తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలోని దేవనగర్ గ్రామంలో పొద్దుటూరు పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు కే లాయర్ చక్రవర్తి సహకారంతో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అంగన్వాడి వర్కర్ లక్ష్మీదేవి, కే లక్ష్మీదేవి, కష్ణవేణి మాధవి, మద్దమ్మ , మహిళలు పాల్గొన్నారు.





